# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 27.4.2024

హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4

సంపుటి (Volume): 13 ǁ సంచిక (Issue): 323 ǁ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com

/ntdailyonline



- భారత్‌లో వాట్సాప్ నిలిపేస్తాం: మెటా హెచ్చరిక
- కమలం పార్టీకి సీట్లపై గణాంకాల గడబిడ
- గూగుల్ యాడ్స్‌కు బీజేపీ 101 కోట్లు ఖర్చు
- నోటాకు మెజారిటీ వస్తే మళ్లీ ఎన్నిక!?
- 2025 నుంచి ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షలు!

..లోపలి పేజీల్లో



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ'లో..


# నేనొచ్చిన.. నువ్వెక్కడ?

- రాజీనామా సవాల్‌కు ఎందుకు వెనకాడుతున్నవ్?
- రావట్లేదంటే.. ప్రజలను మళ్లీ మోసం చేస్తున్నట్టే లెక్క
- అమరుల స్తూపం వద్దకు రాలేకపోతే పీఏతో పంపు
- ఉద్యమ జర్నలిస్టుల చేతుల్లో నా రిజైన్ లెటర్ పెడుతున్న
- హామీలు అమలు చేసి, నా రాజీనామా ఆమోదించుకో
- తర్వాత వచ్చే ఉప ఎన్నికల్లో కూడా నేను పాల్గొనను › 5
- గన్‌పార్క్ వద్ద సీఎం రేవంత్‌కు హరీశ్ ఓపెన్ చాలెంజ్

• అమరులకు జోహారు • త్యాగాలకు అవమానం





# స్పందించని రేవంత్

- గన్‌పార్క్ వద్దకు రాని ముఖ్యమంత్రి
- రాజీనామాపై నోరుమెదపక మౌనం

హైదరాబాద్, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ సర్కారు హామీల అమలుపై మాజీ మంత్రి హరీశ్‌రావు తన సవాల్‌కు కట్టుబడగా.. సీఎం రేవంత్‌రెడ్డి మాటలకే పరిమితమయ్యారు. ఆగస్టు 15లోగా రూ. 2 లక్షల రుణమాఫీ సహా ఆరు గ్యారెంటీల హామీలన్నీ నెరవేర్చితే తాను రాజీనామా చేస్తానని, లేనిపక్షంలో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి కూడా లేఖతో రావాలని సవాల్ విసిరారు. చెప్పిన మాట › 8వ పేజీలో

## చెప్పులేసుకొని స్పీచ్‌లు

- అమరులకు ఒక్క పువ్వుతోనూ నివాళి అర్పించని నేతలు
- బీఆర్ఎస్ పూలదండలను ఊడ్చేసిన ఇందిర › 5
- హస్తం నేతల నుంచి వినిపించని 'జై తెలంగాణ'


## కేసీఆర్ తలకాయ మేం తీసేయాలా?

బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం హామీలు అమలు చేయలేదన్న కోమటిరెడ్డి › 5

# మీకిస్తే.. మాకేంటి?

## పెండింగ్ బిల్లుల చెల్లింపులో పర్సేంటేజీల దందా!

- బ్యాక్ డోర్‌లో పైసల పందేరం!
- 10-20 శాతం కమీషన్లంటూ చర్చ
- కాంట్రాక్టర్లలో హాట్ హాట్ టాపిక్
- కీలక నేత సన్నిహితుడి చేతివాటం
- ముడుపు ముడితే డైరెక్ట్ చానలే!
- రోజువారీ రాబడి.. చెల్లింపులకే సరి
- పెరిగిన ఆదాయం, అప్పులూ అటే
- అటకెక్కిన రైతుబంధు సాయం
- చిరుద్యోగుల జీతాలూ, ఉద్యోగుల బిల్లులూ కూడా పెండింగ్‌లోనే



హైదరాబాద్, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో గత నాలుగు నెలలుగా ప్రభుత్వ ఆదాయం పెరిగినట్టు గణాంకాలు తెలుపుతున్నాయి. మరి ఈ ఆదాయం ఎక్కడికి పోతున్నది? ఎన్నికల వ్యయానికి నిధులను సమకూర్చేందుకు 20 శాతం కమీషన్‌తో పాత బిల్లులకు క్లియరెన్స్ ఇస్తున్నట్టు అధికార, రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అప్పటివరకు వచ్చే నెలసరి ప్రభుత్వ ఆదాయం రూ.10వేల కోట్ల నుంచి రూ.11వేల కోట్ల వరకు పెరిగిందని ఆర్థికశాఖ లెక్కలు చెప్తున్నాయి. ఇలా గత నాలుగు నెలల్లోనే రూ.50వేల కోట్లపైగా ఆదాయం సమకూరింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన గత నాలుగు నెలల్లోనే ఏకంగా రూ.24వేల కోట్ల మేర అప్పులు తెచ్చింది. అంటే.. ప్రభుత్వానికి వచ్చే ఆదాయంతో పాటు అప్పులు కలుపుకుంటే దాదాపు రూ.75 వేల కోట్ల పద్దులు కండ్ల ముందు ఉన్నాయి. అంటే.. సర్కారు ఖజానాలో కాసులు బాగానే ఉన్నాయి. కానీ..?!

* రైతుబంధు ఎందుకు వేయడం లేదు? ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేశవాపూర్ గ్రామంలో శుక్రవారం మంత్రి సీతక్కను నిలదీసిన రైతులు. ఇక్కడే కాదు.. రాష్ట్రమంతా రైతుల్లో ఇదే ఆగ్రహం.

యాసంగి రైతుబంధు కోసం గతంలోనే ఖజానాలో రూ.7వేల కోట్ల పైచిలుకు మొత్తాన్ని ఉంచామని బీఆర్ఎస్ చెప్తున్నది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఐదెకరాల వరకు ఉన్న రైతులకు కూడా ఇప్పటివరకు పెట్టుబడి సాయం › 8 వ పేజీలో



## కొండా సురేఖకు ఈసీ వార్నింగ్

కేసీఆర్, కేటీఆర్‌పై నిందారోపణలు సరికాదని హితవు

ఎన్నికల కోడ్ ఉల్లంఘించే విధంగా మాట్లాడొద్దని హెచ్చరిక › 4

# మళ్లీ ఉరికొయ్యకు నేతన్న

సమైక్య రాష్ట్రంలో మరణ మృదంగం.. కేసీఆర్ హయాంలో 'చేనేతకు చేదోడు'



- ఐదునెలల హస్తం పాలనలో మళ్లీ చీకటి రోజులు
- దొరకని ఉపాధి.. ఆగుతున్న గుండెలు
- నాలుగు నెలల్లో ఐదుగురి బలవన్మరణం › 4
- కేటీఆర్ లేఖ రాసినా పట్టని రాష్ట్ర సర్కారు

### పని దొరకక చనిపోయిండు

నా భర్త పేరు రాజు. మాకు కొడుకు, బిడ్డ ఉన్నరు. మాకు మూడు జోడీల సాంచాలుండె. అవి నడవక, పెట్టుబడి ఎల్లక అప్పుల పాలైనం. ఏడాది కింద సాంచాలు అమ్మి కట్టినం. నాభర్త రాజు ఓ సేటు దగ్గర సాంచాలు నడిపిస్తూ మమ్మల్ని సాకిండు. బిడ్డ, కొడుకును మంచిగ చదివిస్తనంటుండే. కొత్తగొచ్చిన సర్కారు ఆర్డర్లు ఇయ్యలే. పోయిన బతుకమ్మకు తయారు చేసిన చీరల పైసలు కూడా ఇయ్యలేదని సేట్లు సాంచాలు మొత్తం బంద్ పెట్టింద్రు. ఏదైనా పని చూసుకుంటానని పదిహేను రోజుల కింద పోయిన మనిషి శవమై వచ్చిండు. పని దొరక్క, తిండిలేక నాభర్త చనిపోయిండు.

**- ఆత్మహత్య చేసుకున్న ఈగ రాజు భార్య రేఖ**






## పన్ను చెల్లించకుంటే.. కరెంట్ 'కట్'

పట్టణ ప్రజలకు జనగామ పురపాలక కమిషనర్ హెచ్చరిక › 4

## రెండో దశలో 63.5% పోలింగ్

- త్రిపురలో అత్యధికంగా 79.46%
- మణిపూర్‌లో 77.32% నమోదు
- యూపీ, బీహార్‌లో 55 శాతమే
- 13 రాష్ట్రాల్లోని 88 స్థానాలకు పోలింగ్
- 4వ విడత ఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తి › II



## 100% వీవీప్యాట్ల లెక్కింపు కుదరదు

- ఎన్నికల వేళ సుప్రీంకోర్టు కీలక తీర్పు
- ఈవీఎంలపై పిటిషన్లు కొట్టివేత
- బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరపాలన్న పిటిషన్‌నూ తిరస్కరించిన ధర్మాసనం
- సింబల్ లోడింగ్ యూనిట్లను కనీసం 45 రోజులు స్ట్రాంగ్‌రూమ్‌లలో ఉంచాలి
- అభ్యర్థులు కోరుకుంటే ఈవీఎంల తనిఖీ
- ఈసీకి సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశాలు

› II